గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య

సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య

త్రిపురారం, మార్చి 23 : వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య సూచించారు. శనివారం మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వాతావరణ పరిస్థితులతో ప్రజల ఆరోగ్యం క్షీణిస్తుందని, పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ నీటి సమస్యలు రాకుండా చూడాలని, గ్రామాల్లో ఉపాధి హామీ పనికి వెళ్లే కూలీలకు నీరు, నీడ వసతితోపాటు వైద్య సదుపాయం కల్పించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు ప్రజలకు ఇబ్బందులకు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్యప్రభ, తాసీల్దార్ గాజుల ప్రమీల, జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ రాజేంద్రకుమార్, విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఏఈలు వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మోహన్ గాంధీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఫరీదా, విజయలక్ష్మి, పశువైద్యాధికారి శశికళ, పీహెచ్‌సీ వైద్యుడు శంకర్, ఏఓ పార్వతీచౌహాన్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో యాస్మిన్‌కు మొదటి బహుమతి

ప్రొఫెసర్ హరగోపాల్ చేతులమీదుగా బహుమతి అందుకుంటున్న విద్యార్థిని యాస్మిన్

మిర్యాలగూడ, మార్చి 23 : జనగణమన అభియాన్ ఆధ్వర్యంలో 74వ రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్రంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు 'ప్రస్తుత దేశంలో రాజ్యాంగ విలువల పరిస్థితి–ప్రజల కర్తవ్యం'పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి పొందిన స్థానిక కేఎన్‌ఎం డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎండీ యాస్మిన్ శుక్రవారం ప్రొఫెసర్ హరగోపాల్ చేతులమీదుగా బహుమతి, ప్రశంసాపత్రం, రూ.10వేల నగదు అందుకున్నారు. బహుమతి పొందిన యాస్మిన్‌ను కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య, కళాశాల జనగణమన అభియాన్ ఇన్‌చార్జి సునంద, అధ్యాపకులు శనివారం అభినందించారు.

హోలీని ప్రశాంతంగా జరుపుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ వెంకట్‌రెడ్డి

చిట్యాల, మార్చి 23 : పట్టణ ప్రజలు హోలీని ప్రశాంతంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి సూచించారు. పండుగ నిర్వహణ కోసం శనివారం నిర్వహించిన కులవృత్తులు, ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులు తెలిపిన ప్రకారం ఈ నెల 24న కామదహనం, 25న హోలీ నిర్వహించుకోవాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, నాయకులు జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిట్ట బొందయ్య, సిలివేరు శేఖర్, రుద్రవరం యాదయ్య, జిట్ట చంద్రకాంత్, రెముడాల మధు, బొబ్బలి రాంరెడ్డి, గంట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగుల పాలిట గుదిబండగా టెట్ ఫీజు

- జాగృతి నియోజకవర్గ స్టూడెంట్ కన్వీనర్ రజనీకాంత్

కొండమల్లేపల్లి, మార్చి 23 : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ పరీక్ష ఫీజు నిరుద్యోగుల పాలిట గుదిబండగా మారిందని తెలంగాణ జాగృతి నియోజకవర్గ స్టూడెంట్ కన్వీనర్ కర్ణకంటి రజనీకాంత్ విమర్శించారు. గత ప్రభుత్వం టెట్ పరీక్ష ఫీజును రెండు పేపర్లకు కలిపి రూ.300 నిర్ణయిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో పేపర్‌కు రూ.వెయ్యి చొప్పున ఫీజు వసూలు చేయడం బాధాకర విషయమన్నారు. యువత పస్తులుంటూ, పని చేసుకుంటూ పరీక్షలకు ప్రిపేర్ అవుతుంటే ప్రభుత్వం అధిక ఫీజులు వసూలు చేయడం పేద, మధ్యతరగతి విద్యార్థుల రక్తం తాగడమేనని ఆరోపించారు. తమది ప్రజాప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శనిగా మారి వారి జీవితాలతో అడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే టెట్ ఫీజు తగ్గించాలని, లేకుంటే నిరుద్యోగ యువత వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతుందని హెచ్చ రించారు. కార్యక్రమంలో సతీశ్, రాజు, శివ, ఆంజనేయులు పాల్గొన్నారు.

రేపటి నుంచి కాశీవిశ్వనాథుడి ఆలయ పునఃప్రతిష్ఠాపనోత్సవాలు

శాలిగౌరారం, మార్చి 23 : మండలంలోని గురజాలలో నూతనంగా పునఃప్రతిష్ఠించిన విశాలాక్షి సమేత కాశీవిశ్వనాథేశ్వర స్వామి ఉత్సవాలు ఈ నెల 25 నుంచి 27 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయం పునః ప్రతిష్ఠ కోసం గత ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు చేయగా, దాతల సహకారంతో మరో రూ.కోటి సేకరించారు. ఈ నిధులతో ఆలయాన్ని పునఃప్రతిష్ఠించారు. 25న గణపతి పూజ, రక్షాబంధన, అగ్నిప్రతిష్ఠ, 26న గురుప్రార్థన, మండపదేవత పూజలు, మూల మంత్ర జపములు, 27న యంత్ర, విగ్రహ, ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు గుండా శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి, పొన్నెబోయిన వెంకన్న తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327957

PLOT FOR SALE
★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9346363436. NT-327974

PLOT FOR SALE
★హైదరాబాద్ @ రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రక్కనే హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Ph: 9666607146. NT-2326

SERVICES
★మీరు కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. మేము మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B.Nagar, Hyd. 7893011777. NT-311873-All

WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5. NT-327958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777630 | భువనగిరి : 9182777636
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777634 | తుంగతుర్తి : 9182777634

జాతరలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వేములపల్లి, మార్చి 23 : జాతరలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆమనగల్లులో పార్వతీ రామలింగేశ్వరస్వామి జాతర సందర్భంగా నిర్వహించే కబడ్డీ, కోలాట పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక, మానసికోల్లాసం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎంపీపీ పుట్టల సునీత, నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, రావు ఎల్లారెడ్డి, తమ్మడబోయిన అర్జున్, మాలి కాంతారెడ్డి, ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు కలమ్మ, జోజి, వెంకన్న, భిక్షం, యుగంధర్, మాజీ సర్పంచ్ ఝాన్సీప్రవీణ్, సందీప్, నగేశ్, వెంకటేశ్, సైదులు పాల్గొన్నారు.

విప్లవ వీరులకు ఘన నివాళి


హాలియా : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

హాలియా, మార్చి 23 : స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ వీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని శనివారం హాలియాలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు రాష్ట్ర నాయకుడు మందా సైదులురావు గౌతమ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దేశ స్వాతంత్ర్య కోసం ఉరికంభం ఎక్కిన గొప్ప నాయకులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ అని కొనియాడారు. వారిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మంచుకంటి మధు, మేదరి దేవేందర్, జైపాల్‌రెడ్డి, పరశురాంగౌడ్, దుర్గాప్రసాద్, కత్తి కోటిరెడ్డి పాల్గొన్నారు.

నల్లగొండ సిటీ : కనగల్ మండలంలోని చెల్లాయిగూడెం ప్రాథమిక పాఠశాలలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో సామాజిక సేవకురాలు కంబాలపల్లి శివలీల, అశోక్ రెడ్డి, మహేశ్, స్వర్ణ, సుమతి, మణెమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పట్టణంలో భగత్‌సింగ్ చిత్రపటానికి ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, కిరణ్, కాశీ, భరత్, పవన్, సుజేందర్, హరీశ్, వంశీ, సందీప్, నాని, అజయ్, రాఘవ, ప్రసన్న పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రగతి శీల యువజన సంఘం ఆధ్వర్యంలో మునుకుంట్లలో భగత్‌సింగ్ వర్ధంతి వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గంగబోయిన వీరాంజనేయులు, కడారి అభిరామ్, ఇప్పలపల్లి రవి, చిలుముల వెంకన్న, సిద్ధూ, గణేశ్, మహేశ్, సైదులు, శివ పాల్గొన్నారు.

28న ఎంజీయూలో జాతీయ సెమినార్

- పోస్టర్ ఆవిష్కరించిన వీసీ గోపాల్‌రెడ్డి

సెమినార్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి

రామగిరి, మార్చి 23 : నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఈనెల 28న వర్సిటీ సైన్స్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ కళాశాల ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఇందన పదార్థాల్లో అభివృద్ధి తీరుతెన్నులు' అనే అంశంపై నిర్వహించే జాతీయ సెమినార్ పోస్టర్లను వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న ఇందన అవసరాల దృష్ట్యా సహజ వనరులపై దృష్టి ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ఓఎస్‌డీ టు వీసీ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాగర్, సెమినార్ కన్వీనర్ కొప్పుల సత్తిరెడ్డి, ఫిజిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ చిల్కూరి రమేశ్, భిక్షమయ్య, అధ్యాపకులు మద్దిలేటి, మాధురి, రూప పాల్గొన్నారు.

బీసీలకు లోక్‌సభ ఎన్నికల్లో 10 సీట్లు ఇవ్వాలి

సమావేశంలో పాల్గొన్న బీసీ నాయకులు

నల్లగొండ రూరల్, మార్చి 23 : బీసీలకు లోక్‌సభ ఎన్నికల్లో అన్ని పార్టీలు 10 సీట్లు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జు కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేశ్ డిమాండ్ చేశారు. బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గవ్వల భరత్ ఆధ్వర్యంలో బీసీల హక్కుల సాధన కోసం చేపట్టిన జోడో యాత్ర శనివారం నల్లగొండకు చేరుకున్న సందర్భంగా స్థానికంగా ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కుల గణన చేపట్టాల నిడిమాండ్ చేశారు. ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, యాదగిరి, అంజి, నందగోపాల్, ప్రసన్న, సతీశ్, వెంకన్న, పాషా, లక్ష్మీనారాయణ, భరత్, కీర్తి పాల్గొన్నారు.

యాత్రకు స్వాగతం..

బీసీల డిమాండ్ల సాధనకు చేపట్టిన బీసీల హక్కుల సాధన జోడో యాత్రకు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీసీ సంఘ నేతలు కృష్ణ, వెంకటేశం, నరేశ్, అంజి, రామన్న, శివకృష్ణ, రవికుమార్, కోటి, శివకుమార్ పాల్గొన్నారు.

సజావుగా పదో తరగతి గణితం పరీక్ష

రామగిరి, మార్చి 23 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన గణితం పరీక్ష సజావుగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 109 పరీక్ష కేంద్రాల్లో 19,661మంది విద్యార్థులకుగానూ 19,597 మంది విద్యార్థులు హాజరుకాగా, 64 మంది గైర్హాజరైనట్లు డీఈఓ భిక్షపతి వెల్లడించారు. డీఈఓతోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

గ్రానైట్ లారీల పట్టివేత

మాడ్గులపల్లి, మార్చి 23 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నర్సారావుపేట నుంచి అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న మూడు గ్రానైట్ రాళ్ల లారీలను శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ శోభన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రానైట్ రాయి తరలింపునకు ప్రభుత్వ అనుమతి లేకపోవడంతో లారీల వివరాలను మైనింగ్ అధికారులకు అందించామని, పత్రాలు సక్రమంగా లేని లారీ డ్రైవర్లు శివ శరణప్ప, బాజీ, రమాకిషన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి

పెద్దవూర, మార్చి 23 : ట్రాక్టర్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మండలంలోని నాగార్జున సాగర్– హైదరాబాద్ హైవేపై గల నాయనవాని కుంట స్టేజీ దగ్గర జరిగింది. ఎస్ఐ వీరాబాబు తెలిపిన వివరాల ప్రకారం నాగర్జునసాగర్‌లోని హిల్ కాలనీకి చెందిన పల్లవల కార్తీక్(18), తన స్నేహితుడు నూకం అఖిల్(18) కలిసి శుక్రవారం రాత్రి నాగార్జునసాగర్ నుంచి పెద్దవూరకు బైక్‌పై వెళ్తుండగా, అదే సమయంలో నాయనవానికుంటకు చెందిన కున్‌రెడ్డి నరేందర్‌రెడ్డి పెద్దవూర నుంచి గ్రామానికి ట్రాక్టర్ నడుపుకుంటూ వస్తున్న క్రమంలో ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరిలో అఖిల్ అక్కడిక్కడే మృతి చెందాడు. కార్తీక్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం హదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందినట్లు తెలిపారు. కార్తీక్ తండ్రి ఏడుకొండల్ ఫిర్యాదు మేరకు కేసు నమెదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేటి నుంచి రామాలయ ప్రారంభోత్సవాలు

మిర్యాలగూడ రూరల్, మార్చి 23 : మండలంలోని ముల్కలకాల్వలో నూతనంగా నిర్మించిన రామాలయ ప్రారంభోత్సవాలు ఆదివారం నుంచి జరుగనున్నట్లు ఆలయ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం ఆవాహిత దేవతా పూజ, ఉదయకుంభ శాంతి, వాస్తు శాంతి, 25న ఉదయం ఆవాహిత దేవతా పూజ, స్వామి వారికి జలాభిషేకం, చతుర్వేద సేవ, మూలమహోత్సవం, 26న ఉదయం అష్టోత్తర కలశములతో మహా స్నానవనం, హోమం, 27న ఉదయం గర్తన్యాసం, 10:20 గంటలకు విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఉంటుందని పేర్కొన్నారు. గ్రామస్తులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలకు రూ.5 వేల విరాళం

శాలిగౌరారం, మార్చి 23 : మండలంలోని తిరుమలరాయినిగూడెం ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడు చింతకాయల పుల్లయ్య రూ.5 వేల విరాళం అందించారు. శనివారం పాఠశాలను సందర్శించి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి టై, బెల్టులు, షూ, ఐడీ కార్డులు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, సైదులు, కవిత పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

నకిరేకల్, మార్చి 23 : నిరుపేద ముస్లిములకు అండగా ఉంటామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప అన్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా సహాయత ట్రస్ట్ హైదరాబాద్ వారి సహకారంతో నకిరేకల్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 250 మందది నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు లింగాల వెంకన్న, ముస్లింలు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన

మిర్యాలగూడ, మార్చి 23 : పట్టణంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలైన బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లిటిల్ ఫ్లవర్ పాఠశాలను శనివారం రాష్ట్ర పరిశీలకుడు, అడిషనల్ డైరెక్టర్ రమణకుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లో ఏర్పాట్లు, ప్రశ్నపత్రాల లెక్కలు, పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండి మాస్ కాపీయింగ్ జరుగకుండా సజావుగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంఈఓ బాలాజీనాయక్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, మార్చి 23 : విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ఏడీ శంకరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, రహమాన్‌బాగ్, రైతుబజార్, శ్రీరామ్‌నగర్, జైల్‌ఖానా, సిద్ధార్థకాలనీ, సెయింట్ ఆల్ఫాన్సెస్ స్కూల్, డీవీకే రోడ్డు, అబ్బాసియా కాలనీ, శాంతినగర్, సాయినగర్‌కాలనీ, భాగ్యనగర్‌కాలనీ, ఎస్ఎల్‌బీసీ ప్రాంతాల్లో అంతరాయం కలుగనున్నట్లు తెలిపారు.

నార్కట్‌పల్లి : స్థానిక సబ్‌స్టేషన్ మెయింటనెన్స్ కోసం నార్కట్‌పల్లి పట్టణం, మాండ్ర, మాద యడవల్లిలో ఉదయం 7 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ఏఈ చంద్రశేఖర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

మాడ్గులపల్లి : స్థానిక సబ్‌స్టేషన్‌లో మరమ్మల కారణంగా ఆదివారం పలు గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మణిదీప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అడవిదేవులపల్లి : మండలంలోని అడవిదేవులపల్లి, ముదిమాణిక్యం, సత్రశాల, ఉల్సాయిపాలెం, బంగారిగడ్డ, ఇంద్రానగర్, తాటిచెట్టుతండా, చాంప్లాతండా, వప్రంతండా, జీలకరకుంటతండా, హాముతండాల్లో ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

- జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

మిర్యాలగూడ, మార్చి 23 : విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్' (స్వీప్) కార్యక్రమంలో వారు మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, సరైన నాయకుడిని ఎన్నుకున్నప్పుడే సమాజం బాగు పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్షయలేని సమాజ స్థాపనకు కృషి చేయాలి

- జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి

ఎన్‌జీలో నిర్వహించిన క్షయ దినోత్సవంలో మాట్లాడుతున్న డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

రామగిరి, మార్చి 23 : క్షయలేని సమాజ స్థాపనకు విద్యార్థులు ప్రజల్లో వ్యాధి లక్షణాలు, నియంత్రణపై విస్తృతంగా అవగాహన క ల్పించాలని జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సూచించారు. నల్లగొండలోని ఎన్‌జీ కళాశాలలో శనివారం మైక్రోబయాలజీ అండ్ బయోటెక్నాలజీ విభాగాల ఆధ్వర్యంలో 'ప్రపంచ క్షయ దినోత్సవం(టీబీ) నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళ్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ.. ప్రారంభ దశలో చికిత్స అందిస్తే టీబీని నియంత్రించవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. అంతకుముందు క్షయ నియంత్రణ ర్యాలీ నిర్వహించారు. మైక్రోబయాలజీ విభాగాధిపతి బత్తిని నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, ఆయా విభాగాల అధ్యాపకులు అంజయ్య, శ్రీనాథ్‌పటేల్, గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు దుర్గాప్రసాద్, పీడీ కడారి మల్లేశం పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : పూల రవీందర్

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూటీఎస్ నేతలు

రామగిరి, మార్చి 23 : పీఆర్‌టీయూటీఎస్ బాధ్యులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ శనివారం ఇతర మాజీ ఎమ్మెల్సీలు, పీఆర్‌టీయూటీఎస్ మాజీ నేతలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఆయన నివాసంలో కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. అనంతరం పూల రవీందర్ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలను, ఇతర దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, జీఓ 317 బాధితుల సమస్యలు, పండిట్, పీఈటీల పదోన్నతులు, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన సీఎం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పేరి వెంకట్‌రెడ్డి ఉన్నార